APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## వాట్సాప్ ఎమోజీపై ఆగ్రహం

వ్యక్తి దారుణ హత్య

2 లో..



## బోటి కూర తిని కాటికి..

- ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి
- ఒకే కుటుంబంలో 8మంది అస్వస్థత
- విషతుల్యంగా మారిన చికెన్, బోటి
- విషాదం నింపిన బోనాల పండగ

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 23- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 341 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# బీసీ రిజర్వేషన్లపై తగ్గేదేలే...

- ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయ పోరాటినికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు




## మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్- నీలగిరివార్త : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

మిగతా 2వ పేజీలో..

# జగదీప్ ధన్‌ఖడ్.. మాజీ ఉప రాష్ట్రపతి


- రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి
- ప్రకటించిన రాష్ట్రపతి భవన్ వర్గాలు
- జగదీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన ప్రధానమంత్రి మోదీ



న్యూఢిల్లీ- నీలగిరివార్త : ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రపతికి గడువు విధించవచ్చా?



- కోర్టులు దిశా నిర్దేశం చేయవచ్చా?
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ప్రశ్న
- వారం రోజుల్లో సమాధానానికి ఆదేశం
- బిల్లుల ఆమోదానికి గడువుపై విచారణ
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు

న్యూఢిల్లీ- నీలగిరివార్త : శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దీనిపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ విచారణను చేపట్టింది. వచ్చే మంగళవారం నాటికి దీనిపై స్పందన తెలియ జేయాలని ఆదేశించింది. ఇది ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన విషయమని గమనించాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధి

మిగతా 2వ పేజీలో..



## బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిలే అడ్డుపుల్లలు

ఎమ్మెల్సీ కవిత విమర్శలు

హైదరాబాద్- నీలగిరివార్త : బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, శాసనమండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కవిత పేర్కొన్నారు.

2 లో..



## విమానానికి అగ్నిప్రమాదం

- ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు
- అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు

న్యూఢిల్లీ- నీలగిరివార్త : ఇటీవల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు భయాన్ని పుట్టిస్తున్నాయి. మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది.

# హోంగార్డులకు జీతాలు చెల్లించండి

## ప్రభుత్వానికి హరీష్ రావు డిమాండ్



హైదరాబాద్- నీలగిరివార్త : పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు.. మాటల్లో ఫేకుడు, ఢిల్లీకి వెళ్లి జోకుడు ఇదేనా సిఎం రేవంత్ రెడ్డికి తెలిసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. నెల మొదలై 22 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటుని మండిపడ్డారు. హోంగార్డులకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలోని హోంగార్డు సోదరుల ఆవేదన వినాలని సూచించారు. భద్రాది కొత్తగూడెం, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జగిత్యాల, వరంగల్, రామగుండం, వికారాబాద్ జిల్లాల్లో

మిగతా 2వ పేజీలో..

# పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి
- పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం
- సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష



## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్- నీలగిరివార్త : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యని వాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేక పోతున్నామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజా సంబంధాల అధికారి జి.మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ

మిగతా 2వ పేజీలో..


# బిజెపి బిసిలకు వ్యతిరేకం

- అందుకే రిజర్వేషన్లపై విముఖత
- అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్- నీలగిరివార్త : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని

మిగతా 2వ పేజీలో..



2 లో..

## ఈడీ విచారణకు సమయం కావాలి

- నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

- మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి
- బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్



హైదరాబాద్- నీలగిరివార్త : ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతా భావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్‌కు పన్ను పోటు

- ఐటి మినహాయింపులో చుక్కెదురు
- 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం



న్యూఢిల్లీ- నీలగిరివార్త : పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయ పన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళం

మిగతా 2వ పేజీలో..

# బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిలే అడ్డుపుల్లలు

**ఎమ్మెల్సీ కవిత విమర్శలు**



**హైదరాబాద్- నీలగిరివార్త :** బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియా తో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, శాసనమండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీ-షన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

# బోటి కూర తిని కాటికి..

- ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి
- ఒకే కుటుంబంలో 8మంది అస్వస్థత
- విషతుల్యంగా మారిన చికెన్, బోటి
- విషాదం నింపిన బోనాల పండగ

**హైదరాబాద్ - నీలగిరివార్త :** హైదరాబాద్‌లో బోనాల పండుగ విషాదం నింపింది. ఒకే కుటుంబానికి చెందిన 8 మందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఎల్బీ నగర్‌లో ఈ విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎల్బీ నగర్ లోని చింతల కుంటలోని ఓ ఫ్యామిలీ బోనాల పండుగ సందర్భంగా తెచ్చుకున్న చికెన్, బోటి కూరను తెల్లవారు జామున తిన్నారు. దీంతో ఒకే కుటుంబంలోని 8 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యులు చింతల కుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబం తిన్న ఆహారం శాంపిల్స్ ల్యాబ్ కు పంపించారు.

# ఈడీ విచారణకు సమయం కావాలి

**నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా**



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలనిఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.

# వాట్సాప్ ఎమోజీపై ఆగ్రహం

**వ్యక్తి దారుణ హత్య**

**సూర్యాపేట- నీలగిరివార్త :** జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. వాట్సాప్‌లో ఎమోజీ పెట్టినందుకు వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వచ్చే నెల ఆగస్టు 3న జిల్లాలో పద్మశాలి కులసంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో శ్రీరాముల రాములు, ఎలగందుల సుదర్శన్ అనే వ్యక్తుల మధ్య పోటీ జరుగనుంది. ఈ ఎన్నికల నేపథ్యంలోనే గత అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌కు వ్యతిరేకంగా శ్రీరాముల రాములు వాట్సాప్‌లో పోస్టులు పెట్టారు. అయితే, అప్పం శ్రీనివాస్‌కు మద్దతుగా మానుపూరి కృపాకర్ అనేవ్యక్తి ఎమోజీతో ఆపోస్టుకు రిప్లై ఇచ్చారు. దీంతో మానుపూరి కృపాకర్‌పై శ్రీరాముల రాములు వర్గం దాడి చేసింది. ఈ దాడిలో మానుపూరి కృపాకర్ అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందు కున్న పోలీసులురంగంలోకి దిగారు. మానుపూరి కృపాకర్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలిం చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు వర్గాల మధ్య ఏలాంటి ఘర్షణ జరగకుండా పోలీసులు హై అలర్ట్ అయ్యారు.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు- చెప్పారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

- ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై తగ్గేదేలే

మొదటిపేజీ తరువాయి..

కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# రాష్ట్రపతికి గడువు విధించవచ్చా?

మొదటిపేజీ తరువాయి..

లోగా చర్యలు తీసుకోవాలని గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు పేర్కొంది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తనకు రాజ్యాంగం లోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. ప్రజా ప్రయోజనంతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలపై రాష్ట్రపతి సుప్రీం కోర్టు అభిప్రాయం తెలుసుకునేందుకు ఆ కోర్టు ముందు తన ప్రశ్నను ఉంచవచ్చని సుప్రీం కోర్టు దానిపై విచారణ జరిపి తన అభిప్రాయాన్ని రాష్ట్రపతికి తెలియజేయవచ్చని 143(1) అధికరణం తెలియజేస్తోంది.

# హోంగార్డులకు జీతాలు చెల్లించండి

మొదటిపేజీ తరువాయి..

పని చేస్తున్న వారికి జీతాలు రాలేదని చెప్పారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు.. చేతిలో చిల్లిగవ్వలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చెయ్యాల్సిన దుస్థితి నెలకొందని, ఇఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేరని ఆరోపించారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వీరికి ఏం సమాధానం చెబుతారు..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మంత్రిగా ఉన్న హోంశాఖలోనే ఇలాంటి దుర్బర పరిస్థితులా..? అని అడిగారు. వెంటనే హోంగార్డులకు వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ం

# బిజెపి బిసిలకు వ్యతిరేకం

మొదటిపేజీ తరువాయి..

ఉంటే, రిజర్వే షన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చిచూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజే పీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

# జగదీప్ ధన్‌ఖడ్.. మాజీ ఉప రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి..

కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్‌కో ధాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# విమానానికి అగ్నిప్రమాదం

- ప్రయాణికులు, సిబ్బందిదిగాక మంటలు
- అప్రమత్తం కావడంతోతప్పిన ముప్పు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఇటీవల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు భయాన్ని పుట్టిస్తున్నాయి. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు, సిబ్బంది బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# కాంగ్రెస్‌కు పన్ను పోటు

మొదటిపేజీ తరువాయి..

రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ అధికారులు దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు- కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు- గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
బుధవారం
23-7-2025




## ఇది పొలం బురద అనుకున్నారా...?
## కంటారం బాలారం రోడ్డు తెలుసా..!

**కూటమి ప్రభుత్వ నాయకులు కనికరిస్తారా..? లేక వదిలేస్తారా..?**

అల్లూరి జిల్లా కొయ్యూరు నీలగిరి వార్త ప్రతినిధి



అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల గిరిజన గ్రామాల్లో రహదారులు కురుస్తున్న వర్షాలకు అస్తవస్తంగా తయారైందని చెప్పక తప్పదు కొయ్యూరు మండలం కంటారం బాలారం రహదారి చూస్తే. కంటారం బాలారం రహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతి పట్టుకొని వాహనాలపై ప్రయాణం కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సమస్య కాలం గడుస్తున్నప్పటికీ అభివృద్ధి వైపు అడుగు లేస్తామని చెప్పుకోవడం తప్ప ఈ రహదారి పై కనీసం మాట్లాడకపోవడం చాలా విడ్డూరంగుంది వర్షం పడితే పొలం బురద కన్నా అద్వానంగా తయారై రోడ్లపై గుంతలుగా ఏర్పడి నీళ్లు నిండిపోయి ఉన్న రహదారిపై ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగి ఆసుపత్రులు చేరుతున్న పరిస్థితి అనేకం ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు స్పందించి కంటారం బాలారం రహదారి మంజూరు చేయించి మరమ్మత్తులు చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## నిజాం నవాబుపై పోరాటం సలిపిన యోధుడు దాశరథికృష్ణమాచార్య

**తెలంగాణ కోటి రతనాలవీణఅని నినందించిన గొంతుక దాశరథి**

**తెలంగాణబ్రాహ్మణసేవాసమితిరాష్ట్ర అధ్యక్షులుపోచంపల్లి రమణారావు.**

**దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ఘనంగా నివాళులు**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ప్రముఖ సినీ గేయరచయిత ఆనాటి నిజాంనవాబుపై పోరాటంసలిపిన యోధుడు దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలను ప్రారంభించిన ,తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు. తెలంగాణ కోసం పోరాటం సలిపిన తెలంగాణ కోటి రతనాలవీణఅని నినందించిన గొంతుక దాశరథి అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణసేవా సమితిరాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నూరి లక్ష్మీనరసింహారావు,ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు,నర్వ రఘు ఊరెప్రసాదరావు,గూడ జయరాం గూడ రాజేశ్వరరావు, దేవులపల్లి అశోక్ కుమార్ తడకమళ్లరంగసాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ కే మధుసూధన్ రెడ్డి కన్నుమూత

**తెలంగాణఉద్యమానికి ఊపిరి పోసిన మధుసూధన్ రెడ్డి**

**ప్రగాఢసంతాపంతెల్పిన మాజీ సీఎం కల్వకంట్ల చంద్రశేఖర్ రావు**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



ఉస్మానియా యూనివర్సిటీఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్గా 1986 నుంచి 1988 మధ్య కాలంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్గా ఉంటూ ఎంతోమంది విద్యార్థులకు విద్యాసే వలతో పాటు రాజకీయ బోధలు బోధిస్తూ,ప్రత్యేక తెలంగాణరాష్ట్రసాధనకై విద్యార్థులకు ప్రత్యేకతరగతులను నిర్వ హిస్తూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినఆర్ట్స్ కాలేజ్ మాజీప్రిన్సిపాల్ కే మధుసూధన్ రెడ్డి మంగళవారం ఉదయం నారాయణ గూడలోని స్వగృహంలో తుది శ్వాస వదిలినట్లు ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ మాజీ అధ్యక్షుడు రెడ్ల రేపాక ప్రదీప్ రెడ్డి తెలిపారు.

బుధవారం జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానం స్మశాన వాటికలో ఉదయం11గంటలకు అంతక్రియలు జరుగుతాయని రెడ్ల రేపాక ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఆర్ట్స్ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్ కి మధుసూదన్ రెడ్డి మృతి పై మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మటన్ తిని ఒకరి మృతి. . ఏడుగురికి సీరియస్

**స్థానిక ఆర్టీసీ కాలనీ తో బోనాల సందర్భంగా సంఘటన**





(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

హైదరాబాద్ వనస్థలిపురంలో తీవ్ర విషాదం నెలకొంది. ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మటన్ తిని ఒకే కుటుంబానికి చెందిన 8మంది అస్వస్థతకు గురయ్యారు.వారిలో ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాస్ చికిత్స పొందుతూ మరణించారు. స్థానిక ఆర్టీసీ కాలనీకి చెందిన కుటుంబం ఆదివారం బోనాల సందర్భంగా మటన్ వండుకుని తిన్నారు.మిగిలిన దాన్ని ఫ్రిజ్ లో పెట్టారు. దాన్ని ఇవాళ తినడంతో ఫుడ్ పాయిజన్ అయింది. మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## పారిశుద్ధ్యం పై అశ్రద్ధ చూపితే చర్యలు తప్పవు

**జిల్లా పంచాయితీ అధికారి పి.సందీప్**

**ఐ.వి.ఆర్.ఎస్ ఫిర్యాదులపై స్పందన .**

**ముదుర్తి లో డిపిఓ ఆకస్మిక పర్యవేక్షణ**

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

గ్రామ పంచాయతీల్లో ప్రజారోగ్యం, పారిశుధ్యం పై అశ్రద్ద వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి పి.సందీప్ కార్యదర్శులు, కార్మికులను హెచ్చరించారు. ప్రజల నుండి నేరుగా ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు మండలంలోని ముద్దుర్తి గ్రామంలో ఎంపీడీవో ఆంజనేయులతో కలిసి ఆకస్మిక పర్యవేక్షణ జరిపారు. ముద్దుర్తి గ్రామంలో డ్రైనేజీల్లో పూడికలు పేరుకుపోవడం, జనావాస ప్రాంతాల్లో చెత్తాచెదారం తొలగించకపోవడంతో పంచాయతీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి డిపిఓ దృష్టికి వచ్చింది. దీంతో డిపిఓ గ్రామపంచాయతీ కార్యదర్శి గోవిందమ్మతో మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ సక్ర



మంగా ఉండాలని, లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా దోమల మందులను స్ప్రేయింగ్ చేయించాలని సూచించారు. తమ సర్వేలో 69% లోపాలు గుర్తించినట్లు తెలిపారు. అనంతరం వెంకన్నపాలెం గ్రామంలో మెయిన్ రోడ్ లో చెత్తాచెదారం తొలగింపు డ్రైనేజీలు శుభ్రం చేయించే పనులను అధికారులు దగ్గరండి జరిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్ సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో అరకోటి పైగా నిధులు గోల్ మాల్ ??

**బిల్లులు బిల్ కలెక్టర్ల మింగేసారు???**

**స్పష్టత ఇవ్వని అధికారుల తీరులో మరిన్ని అనుమానాలు!!!?**

**బాధ్యులను రక్షించేందుకు పైరవీలు !!!?**

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

చోడవరం మేజర్ పంచాయితీలో ... సుమారు 50 లక్షలు పైగా ప్రభుత్వ, పంచాయతీ నిధులు స్వాహా అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు, ఎంపీడీవో ఇటువంటి స్పష్టత ఇవ్వకపోవడంతో మరిన్ని అనుమానాలు తలెత్తుతున్నాయి. పంచాయితీలో నిధులు దుర్వినియోగం వెనుక గల కారణాలు పై అధికారులు ఎవరూ నోరు మెదపకపోవడం, స్వాహా రాయుళ్ళ పాత్రలు పాత్రధారులపై స్పష్టత ఇవ్వకపోవడంతో మరిన్ని అనుమానాలు బలపడుతున్నాయి. మూడేళ్లుగా ముగ్గురు బిల్లు కలెక్టర్లు పంచాయతీలో వసూలు చేసిన ఇంటి పన్నులు రూపాయి కూడా పంచాయితీకి జమ చేయలేదు. దీంతో పంచాయితీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేని ఆర్థిక



దుస్థితికి చేరుకుంది. పంచాయతీ నిధులు స్వాహా చేశారని అంటున్నారే తప్ప బాధ్యులు నుండి రికవరీ లేకపోవడంతో అదే తంతు కొనసాగుతోంది. పంచాయతీలో ఇల్లు, ఇతర పన్నులు ఎంతవరకు వసూలు అవుతున్నాయి, ఎంత మేర జమ అవుతున్నాయి అనే లెక్క పద్దు లేకపోవడం, పైగా రాజకీయ నాయకులు, గత పంచాయతీ కార్యనిర్వాహణ అధికారుల అండదండలతో పంచాయతీ సొమ్మును స్వాహా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. నూతన భవన నిర్మాణ యజమానుల నుండి ఫ్లోర్ కో రేటు చొప్పున లక్షల రూపాయల్లో వసూళ్లు చేసిన గత పంచాయతీ ఈ.వో, బిల్ కలెక్టర్లు, ఇతర ఉద్యోగులపై సి.బి.సి.ఐ.డి తో విచారణ జరిపించి తక్షణమే రికవరీ చేయాల్సిందిగా సి.పి.ఐ, ప్రజా, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## శివాలయంలో జనసైనికుల ప్రత్యేక పూజలు

బుచ్చయ్య పేట నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు విడుదలను పురస్కరించుకొని, బుచ్చయ్యపేట మండలంలోని దిబ్బిడి గ్రామ శివాలయంలో జనసేన నాయకులు, యువత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సినిమా విజయాన్ని కోరుతూ పి.వి.ఎస్.ఎన్. రాజు ఆదేశాల మేరకు శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించగా, మండల జనసేన అధ్యక్షుడు డి.ఎస్. నాయుడు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎడ్ల రామ్మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి మండపాక బాబురావు, కార్యదర్శి సీతా గణేష్, నియోజకవర్గ సమన్వయకర్త గుండు గణేష్, వడ్డాది గ్రామ అధ్యక్షుడు దొండా సాయి, బుచ్చయ్యపేట గ్రామ అధ్యక్షుడు మేడ శెట్టి సతీష్, కేపీ అగ్రహారం గ్రామ అధ్యక్షుడు సుంకర శ్రీను, సుంకర చరణ్, అద్దెపెల్లి గోవింద పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనసైనికులు మాట్లాడుతూఈ చిత్రం తెలుగు ప్రజల గర్వంగా నిలవబోతోంది. పవన్ కళ్యాణ్ గారి తపన, త్యాగం,



ధైర్యాన్ని ప్రతిబింబించే హరి హర వీరమల్లు విజయవంతం కావాలి. ఆయన్ను చూసి వేల మంది యువత మార్గదర్శనం పొందుతున్నారు. ఈ చిత్రం ఘనవిజయం సాధించాలన్నదే మా ప్రగాఢ ఆకాంక్ష" అని పేర్కొన్నారు.

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు వినతి పత్రం అందించిన అశోక చక్రవర్తి



**గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ 3 గిరిజన చట్టాలు హక్కులు పూర్తిస్థాయిగా ప్రభుత్వం అమలు చేయాలి.**

ముంచంగిపుట్టు, నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సమగ్ర గిరిజనాభివృధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జీవో నెంబర్ 3 ఆలాగే ఏజెన్సీ చట్టాల పై జరిగిన వర్క్ షాప్ లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ యస్ భార్గవిని కలిసి సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి అశోక్ చక్రవర్తి జీవో నెంబర్ తక్షణమే పునరుద్ధరించాలని వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా అశోక్ చక్రవర్తి విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం సుజనపేట గ్రామానికి చెందిన నేను పాడేరులో జరిగిన జీఓ3 వర్క్ షాప్ గిరిజనుల గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని లేదా కమ్యూనిటీ ప్రభావ ఆధారాలుగా చట్టపరమైన దృఢత్వంతో షెడ్యూల్డ్ తెగలు ( ఎస్టి) కులాలకు వందశాతం రిజర్వేషన్ పునరుద్ధించేలా కొత్త జీఓ జారీ చేయాలని సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ తరపున వినతిపత్రం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ అందజేయటం జరిగిందన్నారు. గిరిజన షెడ్యూల్డ్ ప్రాంతాలలో షెడ్యూల్డ్ తెగల కోసం ప్రత్యేక డిఎస్సి నిర్వహించి గిరిజన అభ్యర్థులకే వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గిరిజన పెద్దలు, గిరిజన మేధావులు, ప్రభుత్వేతర సంస్థ రాష్ట్ర, జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

## స్వయంభు విఘ్నేశ్వరుని హుండీ ఆదాయం రూ.1,39,426లు

**దేవాదాయ ధర్మదాయ శాఖ**



చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలోని స్వయంభూ దేవాలయాలు అన్నింటిలో చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా, చోడవరం స్వయంభు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం 6(బి) (%అఅ%), 02 హుండీల ఆదాయం రూ. 1,39,426లు అని దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా తనిఖీదారు బి. వసంత్ కుమార్ మంగళవారం మీడియాకు తెలియజేశారు. తనిఖీదారు పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.వి.వి. సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణ లో గల 2 హుండీలను మే 21 నుండి జూలై 22 వరకు అనగా 61 రోజుల ఆదాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొడమంచిలి చలపతి రావు, ఉత్సవ కమిటి చైర్మన్ పసుమర్తి సాంబశివ రావు మరియు శ్రీ హరి సేవా సభ్యులుచే హుండీలను తెరచి లెక్కించినట్లు వారు తెలిపారు.

## రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవిని మర్యాదపూర్వకంగా కలిసిన గిడ్డి ఈశ్వరి



అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు నేతృత్వంలో పాడేరు ఐటీడీఏలో మంగళవారం గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3పై నిర్వహించిన వర్క్ షాప్ కు రాష్ట్ర ట్రైబల్ వెల్వర్ డైరెక్టర్ సదా భార్గవి ని ఐటిడిఏ ప్రాంగణంలో పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మర్యాదపూర్వకం కలిసి దుశాలువా కప్పి పుష్పగుచాం అందించారు. రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవితో పాటు వర్క్ షాప్ లో జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై జరిగిన సమావేశంలో గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తైలేరియా వ్యాక్సినేషన్ వినియోగించుకోవాలి



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

తైలేరియా వ్యాక్సినేషన్ ప్రజలందరూ వినియోగించుకోవాలని పశు వైద్య అధికారి సిహెచ్ గణేష్ రెడ్డి అన్నారు.మంగళవారం అప్పలరాజు పురం గ్రామంలో, శ్రీ లలితా దేవి ఆశ్రమంలో వాక్సినేషన్ కార్యక్రమాన్ని, ఆయన ప్రారంభించారు. పిరుదులు ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని ,అధిక జ్వరం పాలు బాగా తగ్గిపోవడం జరుగుతుందని, ఆవులకు మాత్రమే సోకుతుందని, మూడు నెలలు నుండి ఆరు నెలల చూడు ఆవులకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ నూ వేయించాలన్నారు. ఆశ్రమం నిర్వాహకురాలు యాళ్ళ వెంకట్ లక్ష్మి, పశుసంవర్ధక సహాయకులు మోర్తా శ్రీనివాసరావు, పాడి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తాం

### ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 22

సంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి కోరారు. ఈ నెల 27 వ తేదీన సంగారెడ్డి లో టీఎన్జీవో భవనంలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుంది సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా కార్మిక సమస్యల పైన నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా కూడా ఆందోళన చేపడతారని అన్నారు. కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కార్మికుల వ్యతిరేకంగా చట్టాలకు ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్న సంఘం జిల్లా మహాసభలు సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ మహాసభలో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఎఫ్ సి అమాలి కార్మికుల గ్రామపంచాయతీ మున్సిపల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే కార్మికుల సమస్యల పైన ఏఎన్ఎం సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు ఈ జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పైన ఈ మహాసభ చర్చించడం జరుగుతుంది ఈ మహాసభ లో తీసుకున్న నిర్ణయాలను అమలయ్యే వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు అశోక్, కాశీనాథ్ ,శివరాజ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంటు సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయ ఆవరణలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా మార్కండేయ దేవాలయంలో కేక్ కట్ చేసి వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండి ఇలాంటి ఎన్నో భర్తీలు ముందు జరుపుకోవాలని ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆ భగవంతున్ని ప్రార్థించినాము . పాల్గొన్న ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సిరికొండ మల్లయ్య మార్త గంగాధర్ లక్కర్సు మహేష్ బత్తుల శ్రవణ్ గొల్లెం రాజు బత్తుల వంశీ చందుర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక దేవరాజ్యం తదితరులు పాల్గొన్నారు అడగట్ల శంకర్ నడిగట్ల అశోక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యపానం మానసిక సమస్యలను సృష్టిస్తుంది





నీలాగిరి వార్త ప్రతినిధి

కార్మికుల మనో వికాస సదస్సులో ప్రముఖ సైకాలజిస్ట్ కె పున్నంచందర్
మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో పద్మనగర్ లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె పున్నంచందర్ మద్యపాన వ్యసనం పై మనో వికాస సదస్సును నిర్వహించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యపాన వ్యసనం మానసిక సమస్యలను సృష్టిస్తుంది అని అన్నారు మద్యపానం దీర్ఘః కాలిక మానసిక ఒత్తిడికి గురిచేసి మెదడు నరాల బలహీనతలు కారణమవుతుందని అన్నారు మద్యం ఒక్కసారిగా మానివేస్తే నిద్ర సమస్యలు కాళ్ళు చేతులు వణుకడం శరీరం అదుపు తప్పడం మానసికంగా భ్రమలు భ్రాంతులు ఏర్పడి పిచ్చిగా ప్రవరిస్తారని అన్నారు చాలా సార్లు ఫిట్స్ పక్షవాతం మెదడులో రక్తం గడ్డ కట్టుట డిలీరియం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు మద్యం మానుకునేందుకు మైండ్ కేర్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల యందు అధునాతన చికిత్స కౌన్సిలింగ్ అందుబాటులో ఉందని వివరించారు. తమను ఈ సమయంలోనైనా సంప్రదించవచ్చని తెలిపారు అత్యవసర సమయంలో 8801888805 నెంబరు కు ఫోన్ చేసి కౌన్సిలింగ్ పొందవచ్చని అన్నారు ఈ సందర్భంగా పున్నంచందర్ మాటడుతూ ఎటువంటి అనారోగ్య సమస్యలు ఎదురైనా మనో వికాస కేంద్రానికి వచ్చి పరిష్కరించు కోవాలని కోరారు ప్రభుత్వం కార్మికుల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ మహిళా శక్తి చీరల ఆర్డర్లు నేతన్న భీమ త్రిఫ్ట్ పథకం యార్న్ డిపో ఏర్పాటు యార్న్ సబ్సిడీ పథకాలను ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది రాపెల్లి లత బూర శ్రీమతి కొండ ఉమ మరియు మర మగ్గాలు వస్త్రోత్పత్తి దారుడు ఏనుగుల మనోజ్ కార్మికులు పాల్గొన్నారు.

# మహిళల కోసం మేకప్ అండ్ హెయిర్ పే పై ప్రత్యేక శిక్షణ శిబిరం

### ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్






నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేకప్ మరియు హెయిర్ స్టైలింగ్ పై ప్రత్యేకంగా ఒక రోజు శిక్షణా సెమినార్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి వారికి ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారేందుకు ఈ రకమైన శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచం వేగంగా మారిపోతున్న ఈ యుగంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి అందుకోసం తమ ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరం స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇచ్చే ఈ రంగం ద్వారా మహిళలు స్వతంత్రంగా నిలబడే అవకాశముంది అని పేర్కొన్నారు కార్యక్రమంలో ప్రముఖ బ్యూటీషియన్స్ శిక్షకులు ఆధునిక మేకప్ టెక్నిక్‌లు హెయిర్ స్టైలింగ్ నిపుణతలు పార్లర్ నిర్వహణకు సంబంధించిన అనేక కీలక విషయాలను పాల్గొన్న మహిళలకు వివరించారు ఈ కార్యక్రమాన్ని మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు ఇచ్చట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్ తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిఎం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని పొలాస విజ్ఞప్తి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21న ప్రారంభమయ్యాయని కేంద్రంలో గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టపరంగా ఆమోదం పొందుటకు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చుటకై కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు గాను ఈ నెల24 న సిఎం తో పాటుగా పలువురు మంత్రివర్యులు డిల్లీకి వెళుృచున్నట్లుగా దిన పత్రికల ద్వార తెలియుచుండేనని అసెంబ్లీ సాక్షిగా సిఎం ఇచ్చిన మాటప్రకారం అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ సిఎం గారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో కేంద్ర ప్రభుత్వంకు చెందిన రాష్ట్ర బీజేపీ నేతలు కొందరు బాహాటంగా వ్యతిరేకిస్తునందున కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటరిగా కాకుండా రాష్ట్ర ఉభయ సభల్లో ఏకగ్రీవంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోధించినట్లుగా కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంఖై సమిష్టిగా కృషి చేయాలని అందుకు గాను సిఎం ముందుండి సమన్వయంతో ముందుకెళ్లాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు బీసీ రిజర్వేషన్ బిల్లులను ఉభయసభల్లో అఖిలపక్షం ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ఒకవేళ ఎవరన్న అడ్డుపడితో ఇక బీసీ వర్గాలు సహించరని తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలాగ మరో బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్ అన్నారు హైకోర్టు ఈ నెల 25 లోపున స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేసి 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన దృష్ట్యా ఇటీవల కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి పంచాయతీ రాజ్ చట్టం 2018 నీ సవరించి ఆర్డినెన్స్ ద్వార గవర్నర్ ఆమోదంతో స్థానిక ఎన్నికలు జరుపుటకు ఒక ప్రక్క నిర్ణయం తీసుకొని గవర్నర్ ఆమొదంకై సిఫారసు చేయడం జరిగిందని మరో ప్రక్క కేంద ప్రభుత్వ ఆమొదంకై,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 24 సిఎం గారు పలువురు మంత్రులతో డిల్లీ వెళ్ళుటకుగాను ప్రోగ్రాం ఖరారైనట్లు తెలుస్తుందని స్థానిక ఎన్నికలు ఆర్డినెన్స్ ద్వార జరిపిస్తార లేక కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో జరిపిస్తార తెలియజేయాలని అలాగే మరో బీసీ బిల్లు విద్య ఉద్యోగాల రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు సంగతి ఏమిటని ఈ బిల్లుకు కూడ ఆర్డినెన్సు తీస్తారా లేక కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందుతార తెలియజేయాలని ఏది ఏమైనప్పటికీ తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టబద్ధంగా శాస్త్రీయంగా అమలు జరగాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి




బీజేపీ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాశాల కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాశాల నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తున్న విషయాన్ని ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు గ్రామాలలో వచ్చే నిధులలో 80 శాతం కేంద్ర ప్రభుత్వం నుండే వస్తున్నాయని గరీబ్ కళ్యాణ యోజన కింద ప్రతి వ్యక్తికి ఐదు కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్న విషయాన్ని ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో చేస్తున్న పనులను రైతులకు ఇచ్చే ఎరువులలో అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు పౌష్టిక ఆహారం అందిస్తున్న విషయాన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా గ్రామసభలు ఏర్పాటు చేసి చెప్పాలన్నారు అదేవిధంగా 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన ప్రస్తుత కాంగ్రెస్ మోసపూరిత పాలన మరియు 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని గ్రామాలలో అందరికీ చేరేలా తెలపాలన్నారు గ్రామాలలో జరిగే అన్యాయాలను అక్రమాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మోసపూరిత వాగ్దానాలపై ప్రజలను చైతన్య పరుస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ముందుకు వెళ్లాలని తెలిపారు. తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన లింగంపల్లి శంకర్ గారిని శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి ఎక్స్ ఎంపీపీ బండ మల్లేశం మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ మండల ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్ వనపర్తి పరశురాములు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ



### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 150 మొబైల్ ఫోన్లను ( సుమారు 25 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలి యజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే అది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరికి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ వివరాలు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులభంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ 12 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (7) రోజులలో ఈ టీం అధికారులు 150 ఫోన్ లను రికవరీ చేయడం మరియు ఇప్పటి వరకు ఈ టీం అధికారులు 627 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 3551 ఫోన్ లను రికవరీ చేయడం మరియు బాధితులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా 150 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలియజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజ్‌ని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరని తెలిపారు.

# సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన ఎఎస్పీ చైతన్య రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

25 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన ఎఎస్పీ చైతన్య రెడ్డ, కామారెడ్డి జిల్లా కేంద్రం పరిధిలోని దేవునిపల్లిలో సోమవారం 25 సీసీటీవీ కెమెరాలను కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ప్రారంభించారు. కామారెడ్డి జీవధాన్ హాస్పిటల్ నుంచి వసుంధర వెంచర్ వరకు రోడ్డుకు ఇరువైపులా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సీసీటీవీ కెమెరాలను వసుంధర వెంచర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలోకామారెడ్డిరూరల్ సిఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రంజిత్,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వెల్లుట్లలో ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు...!

### వర్షాలు సమృద్ధిగా కురవాలి, పాడిపంటలు పండాలి, సల్లంగా చూడు పెద్దమ్మ తల్లి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో మంగళవారం పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయం ఎదుట పచ్చని పందిరి వేసి ముగ్గులతో అందంగా అలంకరించారు. ఉదయం నుండే మహిళలు, యువతులు, చిన్నారి పిల్లలు తలంటు స్నానం చేసి ఇళ్ళ ముందు వాకిళ్ళలో కల్లాపి చల్లి ముగ్గులు పెట్టి పల్లె వాతావరణం మార్చి వేశారు అనంతరం మహిళలందరూ అందంగా ముస్తాబైనారు పలువురు మహిళలు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ఓడి బియ్యం పోశారు. అనంతరం నూతన వస్త్రాలు ధరించిన మహిళలు తమ ఇళ్ల నుండి బోనాలు ఎత్తుకొని డీజే చప్పుళ్ళ, భాజా భజంత్రీల సందడి నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకు చేరుకున్నారు.పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా దీవించాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఊరేగింపులో పలువురు బోనం ఎత్తుకొని చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జక్కుల సంతోష్ కుమార్, బైండ్ల పోచన్న, మాజీ సర్పంచ్ గంట సాయిలు,నర్వ శంకర్, దాసరి అంజయ్య, కన్నెబొయిన రాజు, అంజయ్య,నాట్కరి సాయిలు, నాట్కరి రాజు, ఓట్లం రవి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా, మరియు బీసీ సంక్షేమ శాఖ, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలో పేతానికి కృషిచేయాలని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పొన్నం ప్రభాకర్ కోరినట్లు మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు పంపరి లతా శ్రీనివాస్, చాట్ల వంశీకృష్ణ,పిడుగు మమతా సాయిబాబా,తాయాబ సుల్తానా సలీం,రంగ రమేష్, పాల్గొన్నారు.

# అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా భోజనం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు : తోట లహరి
వేములవాడ పట్టణం సాయినగర్ నివాసి కొప్పు లోహిత మరణించారని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించమనీ ట్రస్ట్ నెంబర్ కు పెరుమాండ్ల హనుమండ్లు ఫోన్ చేసి విషయం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తూ ఎవరైనా మరణిస్తే వారికి సంబంధిత వెక్తులు గానీ స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి అన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ చేస్తూ పట్టు బడ్డ వాహనాదారులకు జైలు శిక్ష జరిమానాలు తప్పవు

**వేములవాడ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వాహనాలు చెక్ చేస్తూ డ్రాంకెన్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులుకు దొరికితే జైలు శిక్ష జరిమానా లు తప్పదాని రాజు తెలుపారు రోజురోజుకు పెరుగుతున్న యాక్సిడెంట్లు ఎక్కువ శాతం డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ గుర్తించాలని తెలిపారు హెల్మెట్ ధరిస్తూ గమ్యం చేరాలని అతి స్పీడ్ హానికరమని వాహనదారులు గమనించాలని తెలిపారు. నెమ్మదిగా డ్రైవింగ్ చేస్తూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మరియు రెండు నుంచి మూడు సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరుకుతే మూడోసారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దుచేసి జైలుకు పంపిస్తామని వాహనదారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణకు జిల్లా పోలీసుల ముందడుగు

- **వనమహొత్సవం లో భాగంగా మొక్కల నాటింపు**
- **చెట్లు ప్రాణవాయువు అందజేస్తాయి పచ్చదనమే భవిష్యత్తు**
- **జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్: జిల్లాలోని అధికారులు మరియు సిబ్బందితో కలిసి, హెడ్క్వార్టర్స్ లో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వనమహొత్సవం సందర్భంగా "భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని పెంపొందిద్దాం. ప్రాణవాయువును అందరికీ అందిద్దాం అనే సంకల్పంతో, కామారెడ్డి జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్లో మొక్కలు నాటే కార్యక్రమం జిల్లా పోలీసు అధికారి యం. రాజేష్ చంద్ర నేతృత్వంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ వై. శ్రీనివాసరావు, బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పాల్గొని మొక్కలు నాటినారు.

## జవహర్‌ను అవమానిస్తే ఉపేక్షించం



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ ను అగ్రకుల నాయకులు అవమానపరిస్తే ఉపేక్షించం అని దళిత నాయకులు అన్నారు. మంగళవారం కొవ్వూరు ప్రెస్ క్లబ్ లో దళిత నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వారు మాట్లాడుతూ జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చినప్పుడు నుండి కొవ్వూరులో అగ్రవర్ణ నాయకుల వేధింపులు ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిమానులు పెట్టిన పెక్సీలను కొన్ని గ్రామాల్లో వాటిని చించి వేసి ఆయనను మనోవేదనకు గురి చేస్తున్నారని ఒక వర్గానికి చెందిన నాయకులతో జవహర్ ను ఇబ్బంది పెడుతున్నారని దీనికి నాయకత్వం వహిస్తున్న అచ్చిబాబు ఆయన వర్గమని దళితులు పైకి ఎదుగుదల అగ్రకుల నాయకులు ఎదగనివ్వడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన పై నమ్మకత్వం ఇచ్చిన ఎస్సీ కమిషనర్ పదవిని ఆయనను తెలుగుదేశం నాయకులు అందరూ ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆయనకు ప్రొటెక్షన్ ఇవ్వాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు . దళిత సంఘ నాయకులు అందరూ ఆయనకు అండగా ఉంటామని ఇలాంటి సంఘటనలు జరిగితే దళిత సంఘాలన్నీ ఒకటే ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా రాష్ట్ర వేదిక అధ్యక్షులు చోళ్ల రాజు, దాసరి రాజకుమార్, రాపాక సహదేవ్, మాస ఆనంద్, నాగవరపు అచ్యుతరావు, మాసాజ్ జాన్ పాల్గొన్నారు.

## రైతు కూలీలను పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందినఒక రైతు పొలంలో ఎనిమిది మంది కూలీలు పొలంలో గుళికలు జల్లు తుండగా అస్వస్థకు గురయ్యారు .. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మలకపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో ఎరువులు గుళికలు వేస్తున్న అదే గ్రామానికి చెందిన 8 మంది కూలీలు పొలంలో గుళికలు జల్లు తుండగా సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మందు పవర్ ఎక్కువ నలుగురికి వాంతులు వికారం ఉ%శీ%దంతో 4 గురినీ స్థానిక ఆస్పత్రిలో చికిత్స చేయించి మేరుగైన వైద్యం కొరకు రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు విషయం తెలుసుకున్న శాసనసభ్యులు ముప్పిడివెంకటేశ్వరరావు దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి పరామర్శించారు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి అండగా ఉంటామని చెప్పారు శాసనసభ్యులు మాట్లాడుతూ అస్వస్థకు గురైన వారు కి ఎటువంటి ఇబ్బంది లేదని డాక్టర్ తెలియజేశారని వైద్యులను మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు .

## ఉపాధి కూలీల డబ్బులు తక్షణమే విడుదల చేయాలి

ముంచింగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి



మండలంలో ఉన్న ఉపాధి హామీ కూలి బకాయి డబ్బులు తక్షణమే ఆదివాసి గిరిజనులు అకౌంట్లో జమ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో. నిరసన తెలుపుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశంలో మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో కి మరియు ఎనర్జీ ఎస్ ఏపీఓ కి లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు .దీనికి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను లక్ష్యం పురం సర్పంచ్ కుర్ర త్రినాథ్ జి. నారాయణ. జి జీనబంధు. మాట్లాడుతూ టీడీపీ. జనసేనా బీజేపీ. ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సంవత్సరం దాటిన గాని ఉపాధి హామీ కూలీలకు గిట్టుబాటు ధరలు శ్రమకు తగ్గిన వేతనం పెంచకుండా ఉపాధి హామీ డబ్బులు విడుదల చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులందరికీ పూర్తిగా మోసం చేస్తుందని కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు వారం రోజుల్లోగా రైతులు అకౌంట్లో డబ్బులు జమ చేయకపోతే మండలం లోని రైతులందరినీ సమీకరించి. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు ఆదివాసి గిరిజన ప్రాంతంలో జూన్ నెల నుండి అక్టోబర్ నెల వరకు ఆర్థికంగా చాలా ఇబ్బందులు గురి అవుతూ నిత్యవసర సరుకులు కూరగాయలు తప్పులు ఒప్పులు ఏమి తినాలో ఏమి కొనాలో అర్థం కాని స్థితిలో ఆదివాసి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదే పరిస్థితుల్లో ఉపాధిహామీ కూలి డబ్బులు విడుదల చేయకుండా నెలలు గడుస్తున్న రైతులు డబ్బులు చెల్లించకపోవడం చాలా దుర్మార్గం అని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ఉపాధి హామీ కార్మికులకు రావలసిన బకాయి డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రీ ముఖి పుట్టు.పంచాయితీ తాంగుల. తోపాటు గేదెలబంద గ్రామస్తులు గిరిజనులు పాల్గొన్నారు.

## రైతు సదస్సులు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**దిగుబడులు సాధించి రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి

రైతు సదస్సులు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి, దిగుబడులు సాధించి రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు.ఆగష్టు 1వ తేదీన రైతు సదస్సులు ప్రారంభించాలని, ఆర్గానిక్ పంటలకు ప్రాధాన్యతనివ్వాలని, అన్ని శాఖలు సమన్వయంతో గ్రామ స్థాయిలో రైతు సదస్సులు నిర్వహించి, రైతులకు అవగాహన కల్పించి, దిగుబడులు సాధించి రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వివిద శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయశాఖ, సెరీకల్చర్, మత్స్యశాఖ, ఉద్యానవన, ఎపిఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మార్క్ఫెడ్, పట్టుపరిశ్రమ, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా గనులు భూ గర్భశాఖ, ట్రయిబుల్ వెల్ఫేర్ పి.ఆర్ ఇంజనీరింగ్, ఆర్.అండ్.బి, ఫుడ్ సేఫ్టీ శాఖలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.ఆగష్టు 1వ తేదీన రైతు సదస్సుల నిర్వహణకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ విత్తనాల పంపిణి పై ఆరాతీశారు, ఇంకా విత్తనాలు అవసరం అయితే తెలియజేయాలన్నారు. అధిక దిగుబడులు సాధించడానికి రైతులను ప్రోత్సహించాలన్నారు. మండలాల వారీగా రాగి, వరి పంటలపై ఆరాతీశారు. రైతులకు అవగాహన కల్పించి పంటల భీమా చెల్లించేలా చూడాలన్నారు. అధిక వర్షాల కారణంగా పంట నష్టం వస్తే భీమా లభిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ పెండింగ్ దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్నాయని ప్రధానంగా ఆధార్ నెంబర్ తప్పుగా నమోదు చేయడం, జాయింట్ పట్టాదారు పాసుబుక్ తదితర కారణాలుతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాటిని పరిష్కరించే దిశగా సత్వర చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా స్వచ్ఛ సర్వే 2025 నిర్వహణపై సమీక్షించి పలు సూచనలు అందజేశారు. ఎపిఎంఐపి, మార్క్ఫెడ్, పట్టుపరిశ్రమ, మత్స్య, మార్కెటింగ్, గనులు భూ గర్భశాఖ, ట్రయిబుల్ వెల్ఫేర్ పి.ఆర్ ఇంజనీరింగ్, ఆర్.అండ్.బి, ఫుడ్ సేఫ్టీ శాఖలలో సమీక్షించి పలు సూచనలు అందజేశారు.ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడిఏ పిఓ కె. సింహాచలం, జిల్లా వ్యవసాయాధికారి ఎస్బి ఎస్.నంద్, జిల్లా సెరీకల్చర్ అధికారి అప్పారావు, సిపిఓ, పి. ప్రసాద్, పశు సంవర్ధక శాఖ డిడి వి. జయరాజు, జిల్లా ఉద్యాన అధికారి ఎ. రమేష్ కుమార్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఎ.రాజశేఖరం, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు, 22 మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో జూలై -22

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహొత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షిస్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహొత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పిలుపునిచ్చారు.పౌర సరఫరాల శాఖలో గన్ని బ్యాగుల రికన్సీలేషన్ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డుల పంపిణీకోసం మంత్రివర్యులు, స్థానిక నాయకుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, సత్తుపల్లి కు నూతనంగా మంజూరైన ఐటిఐ ఏటీసీ కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, కార్మిక శాఖ, అటవీ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజూలై -22:

పాడి పంటలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం ఖమ్మం విజయ డైయిరీ యూనిట్ తనిఖీ చేసి,15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం 1975 లో విజయ డైయిరీ యూనిట్ ప్రారంభమైందని, ప్రస్తుతం ఆ భవనం వెంటనే రెనోవేషన్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విజయ డైరీ యూనిట్ నందు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా బయట నుంచి విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, మంచి నీరు కూడా మున్సిపాల్టీ నుంచి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

విజయ డైరీ చుట్టుపక్కల కాలనీలోని డ్రైన్లు సంస్థలోకి వస్తున్నాయని, దీని కోసం డ్రైన్ డైవర్షన్, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై కార్యాచరణ చేయాలని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో విజయ డైరీ చిల్లింగ్ యూనిట్ల ఆధునీకరణ కోసం కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మన రాష్ట్రంలో పాడి ఉత్పత్తులు తగ్గి పోవడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి పాలు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, యూరియాతో తయారు చేసే కల్తీ పాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. జిల్లాలో పాడి పరిశ్రమ పెరగాలని మంత్రి తెలిపారు. విజయ డైరీ ఆధునీకరణ, ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విజయా డెయిరీ సమస్యలపై అధికారులతో సమీక్ష చేస్తామన్నారు. నీటి సరఫరా, సానిటేషన్ పై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవనం పాతది కావున, ప్రత్యామ్నాయంగా ఎక్కడికైనా షిఫ్ట్ చేయొచ్చా చూస్తామన్నారు. టైం బాండ్ కార్యాచరణ ప్రణాళిక చేసి విజయా డెయిరీ కి పూర్వ వైభవం తెస్తామన్నారు.అనంతరం మంత్రివర్యులు కొత్తగూడెం ఎస్సీ కాలనీ నందు 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరం 15వ డివిజన్ లోనీ కొత్తగూడెం వెటర్నరీ హాస్పిటల్ రోడ్డు నందు 25 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, ఖమ్మం ఆర్డిఓ నర్సింహారావు, విజయా డెయిరీ డిడి రవికుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి**



పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి

ఆశ్రమ పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి ఆదేశించారు. మంగళవారం గుత్తులు పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లను, వసతి గృహాన్ని, వంటశాలను సందర్శించారు. మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూను అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్య, వసతి సౌకర్యాలను, మెనూ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎం. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడులు



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారంతో తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ఐదుగురు వ్యక్తులు 2520 రూ డబ్బు రెండు కోడిపుంజులు దొరికాయని పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో నిరంతరం డ్రోన్ నిఘా ఉందని కోడిపందాలు పేకాట వంటి జుద క్రీడలు ఎవరు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డంపింగ్ యార్డుల మారిన పెవిలియన్ గ్రౌండ్

**శుభ్రం చేయాలంటున్న వాకర్స్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో

జూలై 22 ఖమ్మం: ఆహ్లాదకరంగా ఉండే ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ ఎగ్జిబిషన్ పుణ్యామాని డంపింగ్ యార్డ్ లా తయారైందని నడక సాదకులకు ఇబ్బంది కారంగ ఉందని ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నడక సంపాదకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఖమ్మం నగర పాలక సంస్థ నగర ప్రజలకు వాకింగ్, ఓపెన్ జిమ్, ఎక్సర్ సైజ్, వ్యాయామాలు చేసుకునేందుకు అనువుగా తక్షణమే పెవిలియన్ మైదానాన్ని శుభ్రపరచాలని కోరుతున్నారు. పెవిలియన్ గ్రౌండ్ నగర పాలక సంస్థ వివిధ రకాల వ్యాపార సంస్థలకు అద్దెకు ఇస్తున్నారే కానీ తర్వాత పెవిలియన్ గ్రౌండ్ శుభ్రత మరిచి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజలను ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ ఒక గంటసేపు వ్యాయామాలు చేయాలని చెప్తుంటే అందుకు నగర ప్రజలు నిత్యం పెవిలియన్ గ్రౌండ్ నందు వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నారని అటువంటప్పుడు పెవిలియన్ గ్రౌండ్ ను నగర పాలక సంస్థ ఎందుకు ఇలా డంపింగ్ యార్డ్ లా మారిందని మొరపెట్టుకుంటున్నా పత్రికల్లో కథనాలు వచ్చినా పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగా నడక సాదకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ వారు పెవిలియన్ గ్రౌండ్ పై దృష్టి సారించి తక్షణం శుభ్రం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, కొండమీద వెంకట్, గంగవరపు వీరభద్రం,మేడికల్ వెంకట్, మెదబోయిన రవి, పాటి. శ్రీనివాస్ తదితరులు పెవిలియన్ గ్రౌండ్ శుభ్రతపై నగర పాలక సంస్థనిర్లక్ష్యాన్నివిడనాడాలనిడిమాండ్ చేశారు.

## 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో, జూలై -22:



విపత్తు నిర్వహణ కోసం జిల్లా కేంద్రం, కలెక్టరేట్ నందు 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాకాలంను దృష్టిలో వుంచుకొని జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (గ్రౌండ్ ఫ్లోర్ జి-13) నందు 24 గంటల పాటు జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో పనిచేస్తుందని, 3 షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. సహాయ, సహకారాల కోసం వచ్చిన కాల్ కు అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ అన్నారు. వరదలు, ఇతర విపత్తుల నేపథ్యంలో ఎటువంటి సహాయ, సహకారాలు అవసరం ఉన్నా లేదా ఎవరైనా ఎటువంటి ఆపదలో చిక్కుకున్నా, ఏదైనా ముఖ్యమైన సమాచారంజిల్లా యంత్రాం గానికి అందించాలన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077కు ఫోన్ చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయి సిద్ధార్థ స్కూల్ నందు ఘనంగా గోరింటాకు వేడుకలు



**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**
స్థానిక కొండమల్లేపల్లి నందు గల సాయి సిద్దార్థ పాఠశాల నందు ఆషాడం మాసంలో నిర్వహించే గోరింటాకు పండుగను ఘనంగా విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వివాహత చిత్ర రెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆషాడమాసంలో చేతులకు ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవడానికి గల కారణాలను మరియు గోరింటాకు విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే చిన్నారులు అందరూ చేతులకు గోరింటాకు పెట్టుకొని అదే విధంగా పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అందరూ చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. పాఠశాల యజమాన్యం శ్రీనివాస్ రెడ్డి రాజ శేఖర్ రావు రాణి రాజు శశిరేఖ మమత ధనలక్ష్మి భార్గవి, రాధ తదితర ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాల వసతులపై పరిశీలన



**దేవరకొండ నీలగిరి వార్త**
విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకులాలతోపాటు మైనార్టీ గురుకులాలను ప్రవేశపెట్టినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల డైనింగ్ హాల్ , కిచెన్ రూమ్ , టాయిలెట్లను, తరగతి గదులను పరిశీలించి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాలలో నోట్ బుక్స్ అందించలేకపోయిందని ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ గురుకులాలను పట్టించుకోవడం లేదని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ గురుకులాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందని నాణ్యమైన ఫుడ్ అందించాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని ఆరోగ్యతో పాటు విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాబా, లక్ష్మణ్, లాలయ్య , రాములు,గణేష్, రవి ,తదితరులున్నారు.

## జీకే సినీప్లెక్స్ సినిమా హాలు ప్రారంభం

### ప్రారంభించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, కుందూరు జానారెడ్డి ,ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ నీలగిరి వార్త**
కొండమల్లేపల్లి లాంటి ప్రాంతంలో జీకే సినీ ఫ్లెక్సీ సినిమా హాల్లో రావడం శుభ పరిణామం శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సిఎల్పి కుందూరు జానారెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి. అన్నారు.దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రం విష్ణు కాంప్లెక్స్ లో మంగళవారం నూతనంగా నిర్మించిన మల్టీప్లెక్స్ సినిమా హాలు ప్రారంభించిన వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి జరుగుతుందని షాపింగ్ కాంప్లెక్స్ లతోపాటు సినిమా హాల్లో లాడ్జిలను ఏర్పాటు చేసిన యజమాన్యాన్ని అభినందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే తలసాని నివాసంలో సమావేశం

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జూలై 22**



స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు.బోనాల ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి,సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,బీసీ నాయకులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ నుంచి ఇప్పటివరకు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల గురించి కేటీఆర్ బీసీ ప్రముఖులతో చర్చించారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఏల్.రమణ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,చింతా ప్రభాకర్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు పుట్టా మధుకర్, బూడిద భిక్షమయ్య గౌడ్,నోముల భగత్,నాయకులు ఆంజనేయ గౌడ్,క్యామా మల్లేష్,కోతి కిశోర్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల వద్ద మీల్స్ ఆన్ వీల్స్

### వనం మనీష్ జన్మదినం సందర్భంగా 100 మందికి కిచిడి పంపిణీ

### లయన్స్ క్లబ్బుల సేవలు చిరస్మనీయం





**దేవరకొండ నీలగిరి వార్త**
పేదవారి ఆకలిని తీర్చడం కోసం లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు అన్నారు. ఆయన కుమారుడు వనం మనీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ , లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ, లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ, సంయుక్తంగా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్ సి వనం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండర్లకు అల్పాహారాన్ని అందించామని తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యుల పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాలు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానాలకు మించిన దానం మరొకటి ఉండదని తెలిపారు. ప్రతి లయన్స్ సభ్యుడు సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్తువుల సత్యనారాయణ , సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, సహస్ర క్లబ్ ప్రెసిడెంట్ శిరందాసు భాగ్యలక్ష్మి, ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ , చీదెళ్ళ వెంకటేశ్వర్లు, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ , నీల బుచ్చయ్య, బెజవాడ నరేందర్ , తిప్పర్తి రుక్మారెడ్డి, వనం బిక్షమయ్య, రఘురాం నాయక్, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, చేరుపెల్లి జయలక్ష్మి , గాజుల ఉషారాణి , తిరందాసు పార్వతి, కూరెళ్ళ కృష్ణమాచారి, శ్రీరామోజు శ్రీనివాస చారి, బలరాం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి



### మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ పండింటి నవీన్ మాదిగ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
సూర్యపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘం మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ పండింటి నవీన్ మాదిగ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌ల సాధన కోసం ఉద్యమస్తామని అన్నారు. స్కాలర్ షిప్‌లు రాక పోవడం వలన విద్యార్థులు కాలేజీలలో హాస్టల్లో బాగా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లో విడుదల చేయాలని లేని పక్షంలో మాదిగ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో భవిష్యత్తులో తీసుకుపోయే నిర్ణయానికి ప్రభుత్వమే మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ద్వారానే వాళ్ళ చదువు భవిష్యత్తు కొనసాగుతుందని, కనుక వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, మారపల్లి సావిత్రి మాదిగ,భాను,గోపి, మనవిగ్నేష్. రోహిత్, నిఖిల్, వెంకటేష్. సుధీర్. అఖిల్. కుమార్. విష్ణు. అజయ్. మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**




అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలని ఎఐసిసి సెక్రెటరీ, ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ఇంచార్జి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లా డారు. పార్టీ కోసం 365 రోజులు పని చేసిన వారికి పద వులు దక్కుతాయన్నారు. సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.10 సంవత్సరాల బిఆర్ ఎస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా మనం పని చేసి కేసులు, మానసిక వేదనను భరించామన్నారు. 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణనునాశనం చేసిందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయా లని, రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని రైతు భరోసా తొమ్మిది వేల కోట్లు ఇచ్చిందని, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని ప్రజలు సానుకూల వైఖరితో ఉన్నారని ,ప్రతి గ్రా మంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభిస్తుందని కాబట్టి పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యొక్క గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో కాం గ్రెస్ పార్టీ బలపడి ఉందని తెలిపారు. పార్టీ జెండా పట్టు కొని పదేళ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ పదవులు లభిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,చకిలం రాజేశ్వరరావు, కోతి గోపాల్ రెడ్డి,సురేష్ రావు,వీరన్న నాయక్, కక్కిరేణి శ్రీనివాస్, వేముల కొండ పద్మ, చింతమల్ల రమేష్, తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య, ఎలిమినేటి అభినయ్,తండు శ్రీనివాస్ యాదవ్, రెబల్ శ్రీను, జావెద్ బేగ్, శ్రీనివాస్, నాగుల వాసు, మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలని ఎఐసిసి సెక్రెటరీ, ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ఇంచార్జి సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణ సన్నాహక సమావేశానికి విచ్చేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం 365 రోజులు పని చేసిన వారికి పదవులు దక్కుతాయన్నారు. సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు.10 సంవత్సరాల బిఆర్ ఎస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా మనం పని చేసి కేసులు,మానసిక వేదనను భరించామన్నారు. 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ను నాశనం చేసిందని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని రైతు భరోసా తొమ్మిది వేల కోట్లు ఇచ్చిందని, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని ప్రజలు సానుకూల వైఖరితో ఉన్నారని ,ప్రతి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభిస్తుందని కాబట్టి పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యొక్క గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని ఆయన









పిలుపునిచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడి ఉందని తెలిపారు. పార్టీ జెండా పట్టుకొని పదేళ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ పదవులు లభిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,చకిలం రాజేశ్వరరావు, కోతి గోపాల్ రెడ్డి,సురేష్ రావు,వీరన్న నాయక్, కక్కిరేణి శ్రీనివాస్, వేముల కొండ పద్మ, చింతమల్ల రమేష్, తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య, ఎలిమినేటి అభినయ్,తండు శ్రీనివాస్ యాదవ్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, రెబల్ శ్రీను, జావెద్ బేగ్, శ్రీనివాస్, నాగుల వాసు,మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు స్వదేశా గమన శుభాకాంక్షలు



**దేవరకొండ నీలగిరి వార్త**
లయన్స్ క్లబ్ నల్గొండ జిల్లా గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల, ప్రధమ మహి మహిళ లయన్ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం స్వదేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రధాన కార్యదర్శి లకు మారపు మల్లయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని గవర్నర్ హొదాలో మరెన్నో అవార్డులను పొందాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు




**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జూలై 22**
విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈరోజు జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని సుందరయ్య భవనంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీసులో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ . ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి బంద్‌ను జయప్రదం చేయాలని అదేవిధంగా బంద్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిద్రపోతున్నటువంటి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మధు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు పక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరుణ్ ,వినోద్, త్రినాధ్ ,లోకేష్, మనోజ్, లక్ష్మీనారాయణ, అనిల్, స్టాలిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యావకాశాలలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



**ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో, జూలై -22:**
విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
పాఠశాలలోని వంట షెడ్, వండుతున్న మధ్యాహ్న బోజనం, కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ యూనిపామ్, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని వచ్చాయా, విద్యా బోధన ఎలా ఉంది, రోజు మంచిగా మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీసారు. విద్యార్థులతో ఇంగ్లీషు అక్షరాలు, పదాలు చదివించారు. అపై తొమ్మిదవ తరగతి విద్యార్థులకు టీచర్ లాగా కలెక్టర్ బోర్డు పై లెక్కలు వ్రాసి గణితం పాఠాలు బోధించారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు.హా అనంతరం పాఠశాల అంతా కలియ తిరిగి కావాల్సిన సదుపాయాలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయు శ్రీమన్నారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు అధికారులు, తదితరులు ఉన్నారు.

# స్వర్గీయ మహాకవి దాశరథికి నివాళులు అర్పించిన ఎంపీ రవిచంద్ర బిఆర్ఎస్ ప్రముఖులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులకు బీఆర్ఎస్ ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ దాశరథి శత జయంతి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, సబితా ఇంద్రారెడ్డి,వీ.శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన కమిషనర్

## శానిటేషన్ పని తీరులో పురోగతి ఉండాలన్న కమిషనర్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉర్సు గుట్ట సమీపం లో బల్దియా 5 ఏం ఎల్ డి సామర్థ్యంతో స్మార్ట్ సిటీ లో భాగం గా గతం లో ఏర్పాటు చేసిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎస్ టి పి ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సందర్శించి పని తీరు విధానాన్ని అధికారులను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉర్సు బండ్ అభివృద్ధి పనులను పరిశీలించారు.

శానిటేషన్ తనిఖీల్లో భాగం గా 32 వ డివిజన్ పరిధి దసరా రోడ్ ప్రాంతం లో కమిషనర్ శానిటేషన్ నిర్వహణ తీరు ను పరిశీలించారు.ఈ సందర్భం గా మలేరియా సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కమిషనర్ తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది తప్పకుండా గ్లౌజులు మాస్కులు ధరించాలని ప్రజల ఆరోగ్య సంబంధిత వివరాల ఆధారంగా ప్రతి ఇంటికి వెళ్లి పిడిఎఫ్ సర్వే నిర్వహించాలని అన్నారు.ఎంత మంది శానిటేషన్ సిబ్బంది క్షేత్ర స్థాయి లో విధులు నిర్వహిస్తున్నారని జవాన్ ను అడిగి తెలుసుకున్న కమిషనర్ రెగ్యులర్ గా హాజరు నమోదు చేసేలా చూడాలని జియో ట్యాగ్ ద్వారా హాజరు నమోదు జరుగుతుందని మధ్యాహ్న సమయం లో గ్యాంగ్ వర్క్ లు చేపడుతూ పొదలు (బూషేష్) లేకుండా శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ డి ఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పారుదల శాఖలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా మీర్జాఇలియాస్ బేగ్ పదవి బాధ్యతలు స్వీకరణ

## ఐ.ఎన్.టి. యూ.సి ఆధ్వర్యంలో ఘన సన్మానం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం మీర్జా ఇలియాస్ బేగ్, సూపరింటెండెంట్, నీటి పారుదల శాఖ,ఐ అండ్ సి ఏ డి , క్వాలిటీ కంట్రోల్ అండ్ ఇన్స్పెక్షన్ సర్కిల్ కె సి కాలనీ హన్మకొండ లో పర్య వేక్షణాధికారిగా పదవీ భాద్యతలు తీసుకున్న సందర్బంగా రాష్ట్ర ఐ యన్ టీ యూ సి 3194 ఉపాధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, %a%టీ జీ పీ ఓ ఎ స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ జయ కిషోర్, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మంచిగా ప్రమోద్ కుమార్ గౌడ్, మైనారిటీ ఉద్యోగుల సంగం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జహీర్ అహ్మద్ భేగ్, ప్రధాన కార్యదర్శి వలీ పాషా, %×% జిల్లా ఐ యన్ టీ యూ సి నాయకులు చిట్యాల భద్రయ్య, కోడెం వేణుగోపాల్ మంజుల,మురా వని,కిషోర్ కుమార్, అరూన్ అహ్మద్,హరీష్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా పుస్తకాల పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




మంగళవారం స్థానిక ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల 1993 వ సంవత్సరం %ూాజ ుశీజూాజూ జూవతీ% నాళ్ళ వివేక్ తండ్రి, %దీూచీూ% నుండి పదవీ విరమణ పొంది సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తున్న శ్రీ నాళ్ళ సోమనాథం గారు పాఠశాల విద్యార్థులకు రూ. 20,000/- ల విలువ కల పరీక్షా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవివి విద్యాసంస్థల శాశ్వత సభ్యులు శ్రీ చందా శ్రీకాంత్ మాట్లాడుతూ వారి దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాత శ్రీ నాళ్ళ సోమనాథం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన కుమారుడు ఈ పాఠశాల లో చదివి ప్రస్తుతం ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తూ సమాజంలో ఒక మంచి స్థానంలో ఉన్నందున ఈ పాఠశాల విద్యార్థులకు ఏ సహాయం కావాలన్నా గత ఆరు సంవత్సరాల నుండి వీలయినంత మేరకు సహాయ, సహకారాలను అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరిపడా ఉంది రైతులు ఆందోళన చెందవద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు.హోనెల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా 45 కిలో గ్రాముల యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపొలాల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దాని కోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా, 11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కలెక్టర్ వెంట డిఏఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏ వో రాజిత తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సమాన శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశామని అయినా క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రచారం రావడం లేదని, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారులదేనని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ముఖ్య ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతి పక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు.ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్జేడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని వీడండి: బల్దియా కమిషనర్

## రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్ల పై సమీక్ష.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని విడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్లి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో పన్ను వసూళ్ల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమా వేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ ఐ ల వారిగా పన్ను వసూళ్ల పురోగతినీ సమీక్షించి మాట్లాడుతూ అనుకున్న స్థాయిలో పన్ను వసూళ్లు జరగడం లేదని గత సమావేశం తో పోల్చితే పన్ను వసూళ్లలో పురోగతి కనిపించడం లేదని ఆర్ ఐ ల వారిగా ఇప్పటి వరకు చేసిన పన్ను వసూళ్ల శాతం తో పాటు పి టి ఐ వసూళ్లను కమిషనర్ సమీక్షించి వసూళ్ల తీరు పై అసహనం వ్యక్తం చేశారు రెవెన్యూ అధికారులు ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో పర్యటించి పన్ను వసూళ్ల వృద్ధి ఎందుకు జరగడం లేదో పరిశీలించాలన్నారు బిల్ కలెక్టర్లు కేవలం పన్ను వసూళ్ల కోసం మాత్రమే పని చేస్తున్నారని అయినప్పటికి పన్ను వసూళ్లలో అనుకున్న స్థాయిలో పురోగతి కనిపించడం లేదని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ ఆర్ ఓ లు షహజాది బేగం యూసుఫోద్దీన్ శ్రీనివాస్ ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిసిసి కేంద్రం నుండి వాహనాలను నియంత్రించేలా చర్యలు

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.

## కమిషనర్‌తో కలిసి ఐసిసిసి కేంద్ర సందర్శన.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఐ సి సి సి నుండి వాహనాలను నియంత్రించేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి సి సి కెమెరా ల పని తీరు, సి అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా కు చెందిన జే సి బిలు డోజర్లు, చెత్త తరలింపు ట్రాక్టర్ల కదలికలను ఐసిసిసి కేంద్రం నుండే మానిటరింగ్ చేసేలా ఉండాలని, ఆ రోజు పని చేయని వాహనాల సమాచారం అందేలా ఏర్పాట్లు ఉండాలని, ఇండోర్ తరహా లో మానిటరింగ్ వ్యవస్థ కొనసాగాలని, చెత్త తరలింపు వాహన సమాచారం ఎప్పటికపుడు సానిటరీ ఇన్స్పెక్టర్ లు జవాన్ లకు చేరాలని చూడాలన్నారు. స్వచ్ఛ ఆటో లకు బయో ఫెన్సింగ్ లాగింగ్ ఉండాలని ఇందుకోసం శానిటేషన్ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ విభాగాలు సమన్వయం తో యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని తెలిపారు. వాహనాలకు సంబంధించిన ట్రాకింగ్ సమాచారాన్ని వెంటనే అప్ డేట్ చేయాలని, గ్రీవెన్స్, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ కు వచ్చే ఫిర్యాదులు ఐసిసిసి కు చేరేలా మాడ్యూల్ ఏర్పాటు, ప్రతి సెన్సార్ కు ట్రాకింగ్ ఏర్పాటు ఉండేలా చూడాలని, వాహన నియంత్రణ ను బయో మెట్రిక్ కు అనుసంధానం, సంబంధిత సమాచారం అందుబాటులో ఉండాలని, డి ఆర్ సి సి కేంద్రాలు పార్కులలో ఏర్పాటు చేసిన కెమెరాలు పనిచేస్తున్నాయా? లేవా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు ఫిల్టర్ బెడ్ లతో పాటు నగర వ్యాప్తం గా ఉన్న 125 వాటర్ ట్యాంక్ లలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ఐ సి సి సి కి అనుసంధానం చేయాలని, జీ ఐ ఎస్ ను అప్ డేట్ చేయాలని, ఐ సి సి సి కి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మాన్యువల్ గా అందుబాటు లో ఉండాలని అన్నారు. బల్దియా బాల సముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్డు తో పాటు ట్రాన్స్ఫర్ స్టేషన్ ప్రాంతాల్లో సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని, సి సి కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, సాలిడ్‌వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ కు సంబంధించి వాహనాలు నిర్దేశిత మార్గంలోనే ప్రయాణిస్తున్నాయా లేదో పరిశీలించాలని, గమ్యం మారితే సరియైన విధం గా గైడ్ చేయాలని మేయర్ తెలిపారు.

గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐదు డిజిటల్ డిస్ప్లే బోర్డ్ లలో రోజువారీ వాతావరణ సమాచారం, ఏదైనా సమస్యల వల్ల నీటి సరఫరా అంతరాయం జరిగే ప్రాంత వివరాలు ప్రదర్శించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ రాగి శ్రీకాంత్ ఐ టి మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

# హెచ్ ఆర్ సి చైర్ పర్సన్స్‌కి ఐడి కార్డుల పంపిణీ

హనుమకొండ నీలగిరి వార్త.



హన్మకొండ హెచ్.ఆర్.సి.సి.ఐ జాతీయ అధ్యక్షుడు సింగమాల వెంకటరమణయ్య ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా మహిళా టీం గతంలో సెలెక్ట్ చేయడం జరిగింది, ఈరోజు వారికి ఐడి కార్డులు బహుకరణ జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ దబ్బేటి శ్రీనివాస్ పాల్గొని మహిళా చైర్ పర్సన్ కి అలాగే వైస్ చైర్ పర్సన్ కి ఐడి కార్డులు ఇవ్వడం జరిగింది, హనుమకొండ జిల్లా చైర్పర్సన్ గా గూడెపు.రమాదేవి, జిల్లా వైస్ చైర్ పర్సన్ గా వి.సరిత నీ మహిళా వైస్ సెక్రెటరీగా జి. కృష్ణవేణి నీ ఎన్నుకొని హెచ్ ఆర్. సి.సి.ఐ సంస్థలోకి ఆహ్వానించడం జరిగిందని వారు తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 36వ డివిజన్ 154 బూత్ అధ్యక్షులు కొండా మహేశ్వర్ మాతృమూర్తి కళావతి 164 బూత్ సభ్యులు గాదె నాగరాజు గారీ నానమ్మ లలితా భాయ్ 116 సంవత్సరాలు స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారిని, వారీ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ వారి తోపాటు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి ఆడేపు వెంకటేష్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, 36వ డివిజన్ బీజేపీ నాయకులు దుస్సా శ్రీధర్, సిద్ధ రాజు, జోగు మధు కుమార్, విజయ్ గార్లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల బాధితులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలను నేనున్నానంటూ పరామర్శించిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ 42వ డివిజన్లోని కొండమీది రాజన్ బాబు తల్లి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కరీమాబాద్ లో వార్త రిపోర్టర్ శ్యాంసుందర్ గారి సతీమణి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తూర్పు కోటలో నలివెల హనుమంతు ఇటీవల మరణించగా ఈరోజు వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు, కొండ అభిమానులు, సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# నేడు విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఏ ఐ ఎస్ ఎఫ్ పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో %ూ×ాఖీ% జిల్లా కన్వీనర్ ఎండీ యునస్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000. వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని,గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.

అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు,మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై లోక్ సభలో ప్రశ్నించిన డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి సంబంధించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో వెల్లడించింది. పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ మంత్రి శ్రీ జితిన్ ప్రసాద్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వివరణ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ఈ కారిడార్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం ద్వారా వ్యూహాత్మక ప్రణాళికను అమలు చేస్తూ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టుల స్థితిగతులు, అమలులో ఉన్న కార్యాచరణ ప్రణాళికలను వాటి పురోగతిపై త్వరలో మరింత సమాచారం వెల్లడిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ అభివృద్ధి దేశవ్యాప్తంగా పారిశ్రామిక కనెక్టివిటీని మెరుగు పరచడంలో భాగంగా, భారత ప్రభుత్వ సమగ్ర ఆర్థిక దృక్పథానికి అనుగుణంగా సాగుతోందని మంత్రి వివరించారు. పారిశ్రామిక కారిడార్ల పురోగతిపై కేంద్రం నిరంతరం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని కొనసాగిస్తోందని తెలియజేశారు.ఈ ప్రకటనపై స్పందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కోసం కేంద్రం సహకారం కొనసాగాలని ఆశించారు. పారిశ్రామిక కారిడార్ల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలతో పాటు, ప్రాంతీయ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**శానిటేషన్ అంశాల పురోగతి పై సమీక్షా సమావేశం.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శానిటేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, ప్రతి వార్డులో ఇద్దరు జవాన్లు మాత్రమే విధులు నిర్వహించాలని, అంతకుమించి ఎక్కువమంది జవాన్లు ఉంటే వారిని ఇతర అవసరాల కోసం వినియోగించు కోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ను నాలుగు సార్లు క్రమం తప్పకుండా వేసేలా చూడాలని, ప్రభుత్వ పారిశుద్ధ్య సిబ్బంది కి బదిలీ వర్కర్ గా అవకాశం లేదని, ఔట్సోర్సింగ్ సిబ్బంది ఎవరైనా అచేతన స్థితి లో ఉంటే వారి కుటుంబ సభ్యుల ఆమోదం మేరకు అధికారులు పరిశీలించి బదిలీ వర్కర్ గా అవకాశం కల్పిస్తారని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ నరేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తలసాని నివాసంలో బీసీ ప్రముఖులతో సమావేశం

**పాల్గొన్న కేటీఆర్, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా,ప్రతిపక్ష నేత సిరికొండ,మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, మాజీ మంత్రులు గంగుల, శ్రీనివాస్ గౌడ్,జోగు తదితర ప్రముఖులు**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు.బోనాల ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి,సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్,బీసీ నాయకులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ నుంచి ఇప్పటివరకు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యల గురించి కేటీఆర్ బీసీ ప్రముఖులతో చర్చించారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ చైర్మన్ స్వామిగౌడ్,మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ ఏల్.రమణ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,చింతా ప్రభాకర్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు పుట్టా మధుకర్, బూడిద భిక్షమయ్య గౌడ్,నోముల భగత్ నాయకులు ఆంజనేయ గౌడ్,క్యామా మల్లేష్,కోతి కిశోర్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# డిసిసిబి నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాల ప్రారంభం

**మంత్రి వర్యులు సీతక్క, టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



ములుగు నీలగిరి వార్త.

ములుగు జిల్లా కేంద్రంలో మరియు ఏటూరునాగరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ యొక్క నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఇక్కడ నూతన భవనం లోకి రావడం సంతోషంగా ఉందని, డిసిసిబి ఏర్పడిన నుండి ఇప్పటివరకు బ్యాంకులను లాభాల బాటలో తీసుకెళ్తున్నామని,2024- 25 సంవత్సరానికి గాను ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంకులు 2వేల 296 కోట్ల రూపాయల పై చిలుకు లాభాలతో ముందుకు వెళ్తున్నామనీ,ములుగు మున్సిపాలిటీ ఏటూరునాగరం చుట్టుపక్కల ప్రాంతాల ఖాతాదారులకు మరియు రైతులకు వ్యవసాయ రుణాలు,కర్షక మిత్ర రుణాలు,బంగారు రుణాలు, విద్యా రుణాలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో బ్యాంక్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ చిత్ర మిశ్రా (%ళూూ%), డిసిఓ సర్దార్ సింగ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవి చంద్ర, మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి,సీఈఓ వజీర్ సుల్తాన్,బ్యాంక్ డైరెక్టర్లు మాడుగుల రమేష్, కాకరాల హరిప్రసాద్,దొంగల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కొండా నరేందర్,పాక్స్ చైర్మన్లు అశోక్,రమేష్,సంపత్,సత్తిరెడ్డి,కుమారస్వామి,ఎల్లారెడ్డి, డిసిసిబి జీఎం ఉషా శ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం స్రవంతి బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అధికారులందరు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో మామునూర్ పిటిసి వేదికగా త్వరలో జగరబోయే రెండవ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై డ్యూటీ మీట్ పరిశీలన బృందంతో సభ్యులు, కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మామునూర్ పిటిసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా డ్యూటీ మీట్ పరిశీలకులు, పోలీస్ అధికారులతో కలసి పోటీలు నిర్వహిస్తున్న పిటిసిలో విభాగాల వారిగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు ఆలాగే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వస్తువుండడంతో వీరికి అవసరమైన మౌలిక సదుపాయల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానంగా ఈ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధ్యం ఇస్తుండడంతో పోటీల నిర్వహణకై డిసిపిలు, ఎసిపిలు స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించడంతో పాటు, వారు నిర్వర్తించాల్సింన కార్యకలపాలపై సంబంధిత కమిటీ ఇంచార్జ్ అధికారుల పాత్రపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ పోటీలకు సజావుగా నిర్వహించేందుకుగాను చేయాల్సిన ఏర్పాట్లపై న్యాయనిర్ణేతలు, పరిశీలన నిపుణులు పోలీస్ కమిషనర్‌కు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్దనగరంమైన వరంగల్ నగరంలో రెండవ డ్యూటీ మీట్ నిర్వహిస్తుండడంతో ఆనందంగా వుందని. ఈ పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు వారికి అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేయాలని, ఈ పోటీలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు వున్నా తన దృష్టికి తీసుకరావాలని, పోటీలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ముందస్తూ ప్రణాళికతో పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ,సి.ఐ.డి ఎస్.పి రాంరెడ్డి, కమాండెంట్ రామకృష్ణ, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్ శ్రీనివాస్,ప్రభాకర్ రావుతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్, సిఐడి, రాష్ట్ర సెక్యూరిటీ విభాగంకు చెందిన ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ధి పొందరని, 2024-25 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్ధేశిత లక్ష్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్‌కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్ధంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం



**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటికల సహకారం అవుతుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ మంత్రి కొండా సురేఖ గారు అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ గారు మాట్లాడుతూ ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చని మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగారని అన్ని అర్హతలు ఉన్న నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోరాని ఆలోచన విధానం ఈరోజు సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యం సరఫరాఅవుతుందని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్ధులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి**

పాడేరు నిలగిరి వార్త ప్రతినిధి

ఆశ్రమ పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సదా భార్గవి ఆదేశించారు. మంగళవారం గుత్తులు పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లను, వసతి గృహాన్ని, వంటశాలను సందర్శించారు. మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూను అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్య, వసతి సౌకర్యాలను, మెనూ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఎం. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడులు



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారంతో తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ఐదుగురు వ్యక్తులు 2520 రూ డబ్బు రెండు కోడిపుంజులు దొరికాయని పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలో నిరంతరం డ్రోన్ నిఘా ఉందని కోడిపందాలు పేకాట వంటి జుద క్రీడలు ఎవరు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డంపింగ్ యార్డుల మారిన పెవిలియన్ గ్రౌండ్

**శుభ్రం చేయాలంటున్న వాకర్స్**


ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో

జూలై 22 ఖమ్మం: ఆహ్లాదకరంగా ఉండే ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ ఎగ్జిబిషన్ పుణ్యామాని డంపింగ్ యార్డ్ లా తయారైందని నడక సాదకులకు ఇబ్బంది కారంగ ఉందని ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నడక సంపాదకులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఖమ్మం నగర పాలక సంస్థ నగర ప్రజలకు వాకింగ్, ఓపెన్ జిమ్, ఎక్సర్ సైజ్, వ్యాయామాలు చేసుకునేందుకు అనువుగా తక్షణమే పెవిలియన్ మైదానాన్ని శుభ్రపరచాలని కోరుతున్నారు. పెవిలియన్ గ్రౌండ్ నగర పాలక సంస్థ వివిధ రకాల వ్యాపార సంస్థలకు అద్దెకు ఇస్తున్నారే కానీ తర్వాత పెవిలియన్ గ్రౌండ్ శుభ్రత మరిచి పోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజలను ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ ఒక గంటసేపు వ్యాయామాలు చేయాలని చెప్తుంటే అందుకు నగర ప్రజలు నిత్యం పెవిలియన్ గ్రౌండ్ నందు



వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నారని అటువంటప్పుడు పెవిలియన్ గ్రౌండ్ ను నగర పాలక సంస్థ ఎందుకు ఇలా డంపింగ్ యార్డ్ లా మారిందని మొరపెట్టుకుంటున్నా పత్రికల్లో కథనాలు వచ్చినా పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగా నడక సాదకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ వారు పెవిలియన్ గ్రౌండ్ పై దృష్టి సారించి తక్షణం శుభ్రం చేయాలని పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, కొండమీద వెంకట్, గంగవరపు వీరభద్రం,మేడికల్ వెంకట్, మెడబోయిన రవి, పాటి. శ్రీనివాస్ తదితరులు పెవిలియన్ గ్రౌండ్ శుభ్రతపై నగర పాలక సంస్థనిర్లక్ష్యాన్నివిడనాడాలనిడిమాండ్ చేశారు.

# 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో, జూలై -22:

విపత్తు నిర్వహణ కోసం జిల్లా కేంద్రం, కలెక్టరేట్ నందు 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షాకాలంను దృష్టిలో వుంచుకొని జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (గ్రౌండ్ ఫ్లోర్ జి-13) నందు 24 గంటల పాటు జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో పనిచేస్తుందని, 3 షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వ హిస్తారని తెలిపారు. సహాయ, సహకారాల కోసం వచ్చిన కాల్ కు అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకుంటారని కలె క్టర్ అన్నారు. వరదలు, ఇతర విపత్తుల నేపథ్యంలో ఎటువంటి సహాయ, సహకారాలు అవసరం ఉన్నా లేదా ఎవరైనా ఎటువంటి ఆపదలో చిక్కుకున్నా, ఏదైనా ముఖ్యమైన సమాచారంజిల్లా యంత్రాం గానికి అందించాలన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077కు ఫోన్ చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.